
యు.డి.సి. రాంబాబు
రెంటాల హనుమత్ప్రసాద్
OUT
IN

**ఆ** పూరి లోకల్ ఫండ్ ఆఫీసుకు కొత్తగా ట్రాన్స్‌ఫరయి వచ్చాడు రాంబాబు యు. డి. సి. గా.

మొదటిసారిగా రాంబాబును పలకరించి స్నేహం చేసుకుంది టైపిస్టు రంగలక్ష్మి.

తన సీటులో పేరుకుని పోయివున్న ఫైల్స్‌ను చూసేసరికి గుండె ఆగినంత పనయ్యింది రాంబాబుకు.

రంగలక్ష్మి తరవాత ఒక్కొక్కరే రాంబాబును వచ్చి పలుకరించారు. ఆరోజు క్యాంటీన్‌లో పరిచయ మయ్యాడు సెక్షన్ హెడ్ ముకుందరావు.

ముకుందరావుకు ఏభై ఏళ్ళు ఉంటాయి. సన్నగా గెడ కర్రలా ఉండే దిష్టిబొమ్మకు చొక్కా తగిలించినట్లు లాజు షర్టులో, ముతక పంచతో ముక్కు మీద కళ్ళ జోడుతో ముక్కు చివర చిరాకుతో కనిపించాడు రాంబాబుకు.

"రాంబాబూ! నీది ఊరు ఏదయ్యా" చిరాకుగానే అడిగాడు ముకుందరావు.

"మా వూరాండి" అడిగాడు రాంబాబు అమాయకంగా.

"మీ వూరేనయ్యా కాకుంటే మా వూరి గురించి నీకేం తెలుస్తుందని అడుగుతా..." కళ్ళజోడు సర్దుకుంటూ అన్నాడు. మళ్ళీ అదే చిరాకు ముకుందరావు ఫేస్‌లో.

"అనకాపల్లి సార్!"

"ఆహా అలాగా పెళ్ళయిందేమిటి?" చిరాగ్గా అడిగాడు ముకుందరావు.

సిగ్గు పడుతూ తలవంచుకున్నాడు రాంబాబు.

"పిల్లలా?" ఈసారి చేతిలో ఉన్న కాఫీ కప్పును పెద్దగా శబ్దమయ్యేటట్లు టేబుల్ మీద పెట్టి మరీ చిరాగ్గా అన్నాడు ముకుందరావు.

"లేదు సార్."

"అయితే ఇంకా పిల్లలు లేరన్న మాట. అదృష్టవంతుడివోయ్" చిరాగ్గానే నవ్వుతూ అన్నాడు ముకుందరావు.

"భలే వారు సార్. నా కసలు పెళ్ళయితే గదాండి పిల్లలు పుట్టడానికి..." కొద్దిగా సిగ్గు పడుతూ ముకుందరావు వంక చూశాడు.

"వ్వాట్... నీ కింకా పెళ్ళి కాలేదుటయ్యా. చెప్పవేం పెళ్ళయ్యిందా అని అడిగితే నీవు తెగ సిగ్గుపడిపోయావు, పెళ్ళయ్యింది కాబోలు అనుకున్నాను. అయితే ఇంకా పెళ్ళి చేసుకోలేదన్నమాట. ఆ...ఆ... బాగుంది నాన్నగారికి ఎంతమంది మీరు?" ముకుందరావు కొద్దిగా ముందుకు వంగి ఉత్సాహంగా చూస్తూ అడిగాడు రాంబాబును. ఇప్పుడు ముకుందరావు ఫేస్‌లో చిరాకు మాయమైంది.

"ఒక్కడినే సార్."

"ఒక్కడివేనా — ఆడపిల్లలు ఎవరూ ఉన్నారా...?"

"లేరండీ మా నాన్నగారికి నే నొక్కడినే" మళ్ళీ సిగ్గుపడిపోయాడు.

"మీ అమ్మగారికి ఉన్నారా" అనబోయిన ముకుందరావు తన తప్పు తెలుసుకుని తన మీద తనే ఒసారి చిరాకు పడిపోయాడు.

"ఏం చేస్తుంటారు నాన్నగారు?" రాంబాబు వంక ఆపేక్షగా చూస్తూ అడిగాడు.

"వ్యవసాయమండి."

"ఆస్తిపాస్తులున్నాయన్నమాట."

"ఆ. ఏదో లెండి—ఒక పదెకరాల భూమి. సొంత ఇల్లు..." అదీ ఒ పెద్ద ఆస్తేనా అన్నట్లు తేల్చి పారేసి అన్నాడు రాంబాబు.

"అదేమిటోయ్ అలా అంటావ్? పదెకరాలు అంటే ఈ కాలంలో మాటలా. భూమి రేటు పెరుగుతున్నదోయ్... లక్షణంగా ఒక్కడివే ఒక పదెకరాల భూమీ ఇల్లు ఉందంటావ్..."

"మీరు అంటున్నారు సార్" మరోసారి మెలికలు తిరిగాడు రాంబాబు.

"బాగుందోయ్ బాగుంది. మరింకా పెళ్ళి చేసుకోలే దేమిటోయ్" సంబంధాలూ అవీ ఏమన్నా చూస్తున్నా రేమిటి మీ వాళ్ళు..."

"చూస్తున్నారండీ. ఆ ఇప్పుడే అంత తొందర ఏమొచ్చింది అని నేనే వద్దన్నాను." కాఫీ కప్పు కింద ఉంచుతూ అన్నాడు రాంబాబు.

"తప్పు కాదుటోయ్—ఉద్యోగం చేస్తున్నావ్. పైగా అందమైన కుర్రవాడివి. ఇంకా పెళ్ళి చేసుకోకపోవడమేమిటి. నీవు 'ఊ' అన్నావంటే నీ ముందు క్యూలో ఆడపిల్లల తల్లిదండ్రులు ఉండరటోయ్" చిన్నగా నవ్వుతూ అన్నాడు ముకుందరావు.

"నేను వూ అనదలుచుకోలేదండి."

"అదేమిటోయ్ ఎంతమాట అన్నావు వూ? అనకపోతే పెళ్ళికాదు నాయనా. బ్రహ్మచారి శతమర్కటహ అన్నారు పెద్దలు. వాళ్ళకోసమన్నా చేసుకోవాలోయ్ మనం."

"మనం అంటున్నారు సార్. మీ కింకా పెళ్ళి కాలేదా" బోల్డు ఆశ్చర్యంగా ఒ మారు ముకుందరావు వంక చూసి అన్నాడు రాంబాబు.

"వ్వాట్ అప్సాష్టా నేను పెళ్ళి చేసుకోక పోవడమేమిటోయ్. నాగురించి కాదు నేను అన్నది నీ గురించి."

"మరి మనం' అని మీరు అంటే..." నసిగేడు రాంబాబు.

"ఆ ఏదో మాట వరసుకన్నానోయ్. ఇక్కడ మనం' అంటే నీవు అన్న అర్థం అన్నమాట."

"మనం అన్న మాటకు నీవు అన్న అర్థం నిఘంటువుల్లో కూడా లేద్సార్" అమాయకంగా చూస్తూ అన్నాడు.

ఒసారి చిరాకు పడబోయి నిగ్రహించుకుని "బలే నమ్మకంగా మాట్లాడతావ్ రాంబాబు" ఏదో పెద్దజోక్ వేసినట్లు పెద్దగా నవ్వాడు ముకుందరావు.

"పిలిచేరా సార్" ముకుందరావు నవ్వుకు క్యాంటీన్ కుర్రవాడు వచ్చి అడిగాడు.

"నిన్నెవడు పిలిచాడు వెళ్ళవోయ్." చిరాకు పడిపోయాడు వాడి మీద ముకుందరావు.

అన్నట్లు చెప్పడం మరిచి పోయాను రాంబాబూ! నాకు కిద్దరు ఆడ పిల్లలు ఉన్నారోయ్. పెళ్ళి ఈడు కొచ్చారు. వరుళ్ళ కోసం అన్వేషిస్తున్నాను..."

"మనకు అంటే ఏ అర్థంలో సార్ మీరు మాట్లాడుతున్నది..." కొద్దిగా అమాయకాన్ని మొహంలో చూపిస్తూ అడిగాడు రాంబాబు.

రాంబాబూ! ఏమిటోయ్ మరీ నీవు తెలుగును ఖూనీ చేస్తున్నావ్. ఇక్కడ మనకు అంటే నాకూ అని అర్థం. ఇంగ్లీషు మీడియమా రాంబాబూ" కోపంగా అడిగాడు ముకుందరావు. బాధ కలిగింది ముకుందరావుకు.

"అవున్సార్" వినయంగా చెప్పాడు రాంబాబు.

అదీ విషయం. నేను కనిపెట్టాను లే... పూ. పద పద. ఆఫీసుకు టైమవుతున్నది. ఆఫీసు సీనియర్ ఎగిరి పడతాడు. అవునూ చెప్పడం మరిచాను. నీ సీటులో చాలా ఫైల్స్ పేరుకుని ఉన్నట్లున్నాయోయ్... అందుకని నే చెబుతానులే. నీ పక్క సీటులోని సుబ్బారావును కన్ను చూడమని" కుర్చీలో



ఖండి లేస్తా అన్నాడు ముకుందరావు.

అలాగే సార్'' వినయంగా చెప్పాడు రాంబాబు.

రాంబాబూ! నీ ఎదుట నిన్ను గురించి పొగడ కూడదు కానీ నీకు పెద్దల ఎడ్ల వినయ విధేయతలు ఉన్నాయోయ్! నీలాటి వాళ్ళంటే నాకు చచ్చే ఇష్టమోయ్'' అంటూ రాంబాబు వీపుకూడా తనే చరిచాడు రాంబాబు తను చరిస్తున్నా పట్టించుకోకుండా.

ముకుందరావు ఎక్కిన చేతులు కట్టుకొని ఆఫీసు లోనికి వినయంగా నడిచాడు రాంబాబు.

* * *

ఆఫీసులో అడుగు పెట్టగానే ఎదురు సీటులోని యు. డి. సి. రాధాకుమారి వంక చూశాడు రాంబాబు.

పలకరింపుగా నవ్వింది రాధాకుమారి రాంబాబును చూసి. రాంబాబుకూడా నవ్వాడు.

ఒకసారి రాంబాబు చూస్తుండగా వయ్యారంగా పైట సర్దుకుంది మిస్ రాధాకుమారి.

''హలో రాంబాబుగారూ.'' పలకరించాడు సుబ్రావ్. మాసంలో అదృష్టవంతుడివిరా. నీక, పెళ్ళి కాలేదని ఆఫీసులో అందరికీ తెలిసి పోయింది అందుకే రాధాకుమారి నీకు నా వయ్యారాలు పోతోంది




# హేపీ బాత్ డే టు యూ!

## హిందుస్థాన్ శానిటరీ వేర్, సోమా మెటల్ ఫిట్టింగ్స్, సోమానీ పెల్కింగ్‌టన్స్ వాల్ టైల్స్‌తో

హిందుస్థాన్ శానిటరీ వేర్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
భారత దేశపు అత్యధిక అమ్మకపు వస్తువులను తయారు చేసేది, అత్యధిక సంఖ్యలో బాత్ రూమ్ పరికరాలను ఎగుమతి చేసేది.

సోమా ప్లంబింగ్ ఫిక్చర్స్ లిమిటెడ్
హిందుస్థాన్ శానిటరీ వేర్ వారి పూర్తిగా స్వంతం చెయ్యబడ్డ శాఖ.

సోమానీ పెల్కింగ్‌టన్స్ లిమిటెడ్

2, రెడ్ క్రాస్ ప్లేస్, కలకత్తా-700 001

హిందుస్థాన్ శానిటరీ వేర్ ఉత్సాహకరమయిన రంగులతో వచ్చింది. సోమా మెటల్ ఫిట్టింగ్స్ అంతర్జాతీయ ఖండితానికి సరియైనది. లీకు అవకుండా, డ్రిప్ కాకుండా నమ్మకంగా పని చేసేది. సొగసుగా తీర్చిదిద్దబడింది. 5 సంవత్సరాలకు గ్యారంటీ ఇవ్వబడింది. సోమానీ పెల్కింగ్‌టన్స్ వాల్ టైల్స్ ముగ్ధుల్ని చేసే డిజైన్లూ రంగులూ. శుభ్రం చెయ్యడానికి సులభం.

naa.HSI.794-TEL

నీ వంక చూస్తూ' అనుకుంటూ.

"హలో" ప్రతిగా అన్నాడు రాంబాబు.

"తప్పులేమన్నా ఉన్నాయేమో చూడండి రాంబాబు గారూ" టైపిస్టు రంగలక్ష్మి తను టైప్ చేసిన షీట్ రాంబాబు టేబుల్‌మీద పెట్టి ఎదురుగా ఉన్న స్టూల్ మీద కూర్చుంటూ వెక్కిరింపుగా నవ్వేసింది.

ఒసి నీ అసాధ్యం కూలా. నిన్నటి దాకా నా దగ్గర తప్పులు దిద్దించుకున్నావు. ఇప్పుడు ఆ వెధవ రాంబాబుగాడి దగ్గరకు వెళ్తావన్న మాట. అవునులే. ఎర్రగా బుర్రగా ఉండి సూట్ వేసుకుని అందంగా ఉంటాడాయె. పైగా పెళ్ళి కాని వెధవ. వెంకయ్య . . . వెంకయ్య గాలం'. పళ్ళు నూరుకున్నాడు సుబ్బారావ్ సీటుకు దూరంగా కూర్చుని ఉన్న ఎకౌంటెంట్ శాస్త్రి.

"మీరు చక్కగా టైపు చేస్తారు. భూతద్దం పెట్టి వెదికినా మీటిల్లో మిస్టేక్ దొరకదు" నవ్వాడు రాంబాబు.

రాంబాబు పొగడ్తకు మెలికలు తిరిగిపోతూనా "థాంక్స్" అంటూ ఒక మూరు నవ్వి చేతిలో కర్చీఫ్‌తో సున్నితంగా మొహం తుడుచుకుంది మిస్ రంగలక్ష్మి.

"దీని అందం తగలెయ్య. ఏం వగలు పోతున్న దది. అది టైప్ చేస్తే అన్నీ బూతులే పడతాయి". మూతి విల్లించుకుని కసిగా చూసింది రాధా కుమారి రంగలక్ష్మి వంక.

"రాంబాబుగారూ! ఈ రోజు కేంటీన్‌కు నాతో మీరు రావాలి" ప్రేమపూర్వకంగా చూస్తూ అడిగింది రంగలక్ష్మి.

"దేనికండీ" సిగ్గుపడిపోతూ అడిగాడు రాంబాబు.

"మీరు ఈ ఆఫీసుకు కొత్తగా వచ్చారు. మన పరిచయం సందర్భంలో ఈ రోజు మీకు నేను కాఫీ ఇప్పించ దలుచుకున్నాను" చిన్నగా అందంగా నవ్వడానికి ప్రయత్నిస్తూ అంది రంగలక్ష్మి.

అలాగే నండి" సిగ్గుపడిపోయాడు రాంబాబు.

మాట ఇచ్చారు కదూ"

చ్చొ. చ్చొ. చ్చొ. ఏం మాట. ఆడపిల్లలు పిలిస్తే నాకు మహా సిగ్గండి. అయినా మీరు పిలిస్తే రాకుండా ఉంటానండీ" అని వంచనగా ఒక దొంగ లుక్ వేశాడు రాంబాబు రంగలక్ష్మి వంక.


చాలు వచ్చావురా పిల్లడా. ఇక ఆడిందన్న మాటే' సుబ్రావ్ అనుకున్నాడు అప్పటి దాకా వాళ్ళిద్దరిని ఫైల్ చాటు నుండి గమనిస్తున్న వాడు కాస్తా.

సార్! మిమ్మల్ని మేనేజర్‌గారు రమ్మంటున్నారు ప్యూన్ రంగయ్య వినయంగా చూస్తూ రాంబాబుకు చెప్పాడు.

మేనేజరుగారు పిలుస్తున్నారా" అని ఆశ్చర్యపోతూ ఏమిటో అనుకుంటూ "నా పిలుస్తున్నారు" అన్నాడు రంగలక్ష్మి వంక చూస్తూ.

వెళ్ళి రండి. కాంటిన్‌కు మరి మీరుతో రావాలి" అంటూ తన సీటు దగ్గిరికి వయ్యారంగా నడిచింది రంగలక్ష్మి.

మేనేజర్ లోకనాథం తన రూమ్‌లోకి రాంబాబు




సాదరంగా ఆహ్వానించాడు. "మీరే నన్నమాట రాంబాబు."

అవునార్"

మీ సీటులో పని ఎలా ఉంది"

చాలా ఉంది".

నక్కా బాగా ఎక్కువగా ఉందన్న మాట. మీకు సాయపడటానికి మా అమ్మాయిని మీ సీటు దగ్గరికి మార్చించ దలుచుకున్నాను" నవ్వుతూ అన్నాడు మేనేజర్ లోకనాథం.

"చాలా థాంక్సండీ" గౌరవంగా చూస్తూ అన్నాడు రాంబాబు.

'మా అమ్మాయి ఇక్కడే యల్. డి. సి. పనిచూపించే రనుకుండి. ఇట్టే ఏరి పారేస్తుంది ఫైల్స్‌ను చూసుకు."

ఫైల్స్ పారేస్తే ఎలా నండీ" అమాయకంగా అడిగేడు రాంబాబు.

ఖంగు తిన్నాడు లోకనాథం. వెంటనే తేరుకుని "భలే జోక్ చెప్తారే మీరు" 'ఏమిరా నీవు ఉత్త పిచ్చి మాలోకంలా ఉన్నావు' అనుకుంటూ.

"హిహిహి' నవ్వేడు రాంబాబు.

"పెళ్ళి కాలేదట గదా మీకు."

"అవునండీ."

"రైట్. తొందరేం వచ్చింది లెండి. అయినా చేసుకుంటే మంచి దనుకోండి ఈ కాలం కుర్రాళ్ళు కాకంటే ఇట్టే మనసు పారేసుకుంటారు" కళ్ళు టోపు నల్లుకుంటూ అన్నాడు.

"అవునుకోండి."

"కట్నం ఎంత తీసుకుందా మనుకుంటున్నా రేంటి. .?" నవ్వుతూ అడిగేడు మేనేజరు లోకనాథం.

"లేద్సార్. చాలా ఆదర్శవంతంగా వివాహం చేసుకుందా మనుకుంటున్నాను. కట్నం తీసుకోను. పిల్లనిచ్చితే చాలు నాకు. మా ఇంట్లో వాళ్ళు కూడా నా మాట కాదనరు సార్" కుర్చీలో నిటారుగా

కూర్చుని తను ఆదర్శవంతుణ్ణని తన చూపుల్లో మాట గట్టిగానంటోన్నా స్పష్టం చేస్తూ అన్నాడు.

"బాగు, బాగు. మీ లాంటి ఆదర్శవంతులు నెదికి చూచినా ఈ కాలంలో కానరావడం లేదండీ. ప్రతి వెధవా ఉపన్యాసాలు మాత్రం దంచేసేవారే. ఆదర్శ వివాహం గురించి. ఏదో మీలాంటి వాడు మాటికి కోటికి ఒకరు ఉంటారు" లోకనాథం రాంబాబు వంక గౌరవంగా చూస్తూ అన్నాడు. ఒక సారి తను యు. డి. సి., రాంబాబు మేనేజరు అయిపోయినట్లుగా.

సిగ్గుపడిపోయాడు రాంబాబు మేనేజరు పొగడ్తకు.

"మరి వస్తానండి."

"మంచిది. అమ్మాయిని పంపుతాను. కాస్త శ్రద్ధగా పని చెయ్యించుకోండి. మా మామగారు వదులు. మీ సీటులోని క్లర్కు ఉంటే అశ్రద్ధ చేసిందంటే పనంతా పెర్సేసి ట్రాన్స్‌ఫర్ అయిపోతాడు."

"ఉంటానండి మరి."

"మంచిది."

మేనేజరు రూంలోనుండి బయట పడ్డాడు రాంబాబు.

* * *

కేంటిన్‌లో రంగలక్ష్మితో కాఫీ సిప్‌చేస్తున్నాడు రాంబాబు.

"రాంబాబుగారూ" రంగలక్ష్మి రాంబాబు వక్క సిగ్గుగా చూస్తూ అన్నది.

"ఏమిటండీ!"

"మీరు అచ్చు హిందీ హీరో ధర్మేంద్రలా ఉంటారండీ" క్రీగంట చూస్తూ అన్నది.

సిగ్గుతో మెలికలు తిరిగిపోయాడు రాంబాబు.

"అబ్బ ఏం మనిషి. అన్ని మెలికలు తిరిగేడు అచ్చు ఆడపిల్లలా" మనసులో అనుకుంది రంగలక్ష్మి.

"నిజం చెప్పాలంటే మీరు అచ్చు హేమమాలినిలా

ఉంటాయి.''

ఉత్సాహంగా అడుగుతున్నా అంది రంగలక్ష్మి. "నిజంగా మేం హనీమూన్‌కి ఇలా ఉంటాయండి'' సిగ్గుపడిపోతూ వెళ్ళగా నవ్వేసి అంది.

"నా నాయనమ్మ తోడండీ.''

మళ్ళోసారి సిగ్గుపడిపోయింది రంగలక్ష్మి.

"అవునండీ. అడగడం మరిచాను. మన కొత్త కుంటుంది. పిల్లలు.'' అసహాయంగా అడిగాడు రాంబాబు.

"వాట్ యూ సిల్లీ. మనకేమిటండీ. మనిద్దరికి ఇంకా పెళ్ళి కాలేదుగా. పిల్లలు ఎక్కడనుంచి వస్తారు'' చిరుకోపంగా అనేసి మొగ్గలా సిగ్గుపడి మెలికలు తిరిగిపోయింది రంగలక్ష్మి.

"సారీ! రంగలక్ష్మిగారూ. ఐ విల్ ఇక్కడ మాకు అంటే మీకు అని అర్థం వచ్చేటట్లు. ఈ అర్థం ముకుందరావుగారు చెప్పారు.''

ఇన్సల్టుని లేచింది కోపంగా రంగలక్ష్మి. వాట్ డూ యూ మీన్. నాకు పిల్లలేమిటండీ. పిల్లల [illegible]. అసలు నాకు పెళ్ళి కాందే'' చిటపటలాడుతూ దూరంగా కుర్చీలో జరుగుతూ అన్నది.





అపూర్వమైనది లిరిల్. పచ్చని తరంగరేఖలు. నిమ్మకాయల్లోని తాజాదనపు ఉత్సాహంతో. చురుకైన, పులకరింపజేసే లిరిల్ మిమ్మల్ని నవనారిగా రూపొందిస్తుంది.




లిరిల్

తాజాదనపు సబ్బు నిమ్మకాయల తాజాదనపు ఉత్సాహంతో

లింటాస్-LR.28-203 TL

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

అరెరె! నే నంత మాట అన్నానటండీ. ప్లీజ్ నే నా ఉద్దేశంతో అనలేదు. మీకు పెళ్ళయిందో లేదో నని తెల్సుకుందామని" నసుగుతూ ప్రాధేయ పూర్వకంగా చూశాడు రాంబాబు.

"పెళ్ళయ్యిందని అడగొచ్చుగా. పిల్లలెంతమంది అని అడుగుతారా. నా క్కోపం రాదు" తిరిగి పాపం అమాయకుడు ఏదో అన్నాడు మాట్లాడటం చేతకాదు అని తృప్తి పడి గోముగా అన్నది రంగలక్ష్మి.

అబ్బ మీవి బలే పెద్ద కళ్ళండీ. అచ్చు మా నాయనమ్మ కళ్ళలా ఉంటాయండీ" రంగలక్ష్మి కళ్ళవంక చూస్తూ అన్నాడు.

"ఏమిటీ ...! మీరు నన్ను ఎగతాళి చేస్తున్నారు కదూ. ఇంతకుముందు నీ కెంత మంది పిల్లలన్నారు. ఇప్పుడేమో నా కనులు మీ నాయనమ్మ కళ్ళలా ఉన్నా యంటారు ...?" కోపంగా చూస్తూ అన్నది రంగలక్ష్మి.

'అయ్యయ్యో! మీకు ఉత్తినే కోపమొస్తుం దండీ. నిజంగా మా నయనమ్మ కళ్ళలా ఉంటా యండి మీ కళ్ళు."

"అంటే నావి ముసలమ్మ కళ్ళలా గాజు కళ్ళన్నమాట!"

"అరె! మీరలా ఊహించేసేరా. అన్యాయమండీ. మా నాయనమ్మ కళ్ళు కుర్రతనంలో బలే అందంగా ఉండేవిట. ఒక సారి నాతో చెప్పింది."

"నిజమా" ఆనందంగా అంది రంగలక్ష్మి.

"నిజమండీ. అందుకే మా నాయనమ్మ కళ్ళతో పోల్చేను" ఆనందంగా ఒక మారు ఊపిరి పీల్చు కుంటూ అన్నాడు.

"థాంక్సు" సిగ్గుపడిపోతూ అన్నది రంగలక్ష్మి

"పదండి ఆఫీసుకు టైమైపోతూన్నది" లేచాడు రాంబాబు.

"వెధవ టైము అప్పుడే అయిందా" విసుగ్గా లేచింది రంగలక్ష్మి కుర్చీలోనుండి.

రాంబాబును బిల్లు ఇవ్వనియ్యకుండా తనే ఇద్దరి బిల్లును చెల్లించేసింది కేంటిన్లో.

* * *

"ఆఫీసరుగారు పిలుస్తున్నారు" అని చెప్పడంతో ఆఫీసరు రూంలోకి అడుగు పెట్టేడు రాంబాబు.

"రావోయ్ మిస్టర్ రాంబాబూ" ఆఫీసర్ రంగా రావుగ్గారు ఎదురుగా ఉన్న కుర్చీ చూపుతూ సాదరంగా ఆహ్వానించాడు.

"చూడు మిస్టర్ రాంబాబూ! ఈ రోజు మా అమ్మాయి బర్త్ డే. మిమ్మల్ని మా ఇంటికి ఆహ్వానిస్తున్నాను. తప్పక రావాలి" రాంబాబు వంక ఆపేక్షగా చూస్తూ అన్నాడు.

"మీ అమ్మాయి బర్త్ డేనా సార్. అలానే సార్! మీరు పిలవడం నేను రాకపోవడమా. ఇంతకూ పాప వయస్సెంతండీ" ఆఫీసరుగారి అభిమానానికి సంతోషిస్తూ అడిగేడు రాంబాబు.

"దేనికోయ్" నవ్వుతూ అన్నారు.

"మరేం లేదు సార్! పాప బర్త్ డే అన్నారుకదూ ప్రెజెంటేషన్‌గా ఒక గౌను తెద్దామని ..." వినయంగా చెప్పేడు.

"వ్వాట్ ... నీవూ మోసపోయావుటోయ్. అయితే చాలా కుర్రాడిలా కనబడుతున్నా నన్నమాట నీకు. భలేవాడివే. వచ్చే సంవత్సరం రిటైర్ అవుతున్నానోయ్. ఇలా కుర్రాడిలా నీకు కనబడుతున్నాను గానీ, మా అమ్మాయికి వయసు ఇరవై ఏళ్ళోయ్. చిన్నపిల్లకాదు. బి. ఎ. ఫైనల్ చదువుతున్నది" బట్టతల తడుముకుంటూ ఒక సారి నెరసిన మీసా లను దువ్వుకుంటూ అన్నాడు ఆఫీసర్ రంగారావ్.

"సారీ! నేను ఇంకా మీకు చిన్న వయసు అనుకున్నాను. మీరు క్షమించాలి. మీ కంత వయస్సున్న ఆ అమ్మాయి ఉన్నదనినాకు తెలియదు" వినయంగా అన్నాడు రాంబాబు.

"ఫర్వాలేదోయ్. ఇందులో నీ తప్పే మున్నది. అది అంతా నా శరీర తత్వం. అలా కన్పిస్తాను కుర్రాడిలా" పెళ్ళున నవ్వుతూ అన్నా డాయన.

"ఉన్న నిజమే నండి అంది ..."

"అవునూ! నీకు పెళ్ళి కాలేదుట కాదోయ్."

"అవున్సార్" సిగ్గు పడిపోయేడు రాంబాబు.

"సరే! సరే! తప్పకుండా వస్తావుకదూ."

"ఎంతమాట ... వస్తానండీ మరి" లేచాడు రాంబాబు.

ఆ ఆ. మర్చిపోకోయ్.

ఆఫీసర్ రూం నుండి బయట పడ్డారు రాంబాబు

హఠాత్తుగా ఒక రెండు నెలలు సెలవు పెట్టాడు రాంబాబు.

ఈ లోపు యు. డి. సి. సుబ్రావ్ తన వర్కు, రాంబాబు వర్కు చూడలేక ఎలానో తిప్పలు పడి మరో వూరుకు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. సుబ్రావ్ సీటులోనికి మరొకరు రావడంకూడా జరిగింది. ఇప్పుడు సుబ్రావ్ సీటు లోనికి కొత్తగా జాయిన్ అయి వచ్చింది శంభుపతి.

ఆఫీసులోకి అడుగు పెట్టగానే మొదటిసారిగా అందరినీ అడిగాడు శంభుపతి—"రాంబాబు ఏడని".

"రాంబాబు మీకు తెలుసా" ఆశ్చర్యంగా అడిగా రందరూ.

"వాడు తెలియక పోడ మేమిటి? నా ఫ్రెండ్ కదూ" చెప్పాడు శంభుపతి.

"అతను రెండు నెలలు సెలవు పెట్టాడు" అన్నారంతా.

చిత్రం — డి. లక్ష్మీనారాయణ ( మెదక్ )



"ఓహో. బహుశా వాళ్ళావిడ ప్రసవించి ఉంటుంది. అందుకని సెలవు పెట్టి అత్తగా రింటికి వెళ్ళా డేమో" అన్నాడు శంభుపతి.

అంతా అదిరి పడ్డారు. రంగలక్ష్మి, రాధాకుమారి, ఎకౌంటెంట్ శాస్త్రి, సెక్షన్ హెడ్ ముకుందరావు.

"అతనికి పెళ్ళి కాలేదన్నాడే" ముక్త కంఠంతో అన్నారంతా.

"వాడికి పెళ్ళి కాకపోవడ మేమిటండీ—ఇప్పటికి ఇద్దరు పిల్లలు ఉన్నారుకూడాను"

"వ్వాట్" మరోసారి అదిరి పడ్డారు.

"మరి అలా ఎందుకు చెప్పాడు" కోపంగా అన్నా రంతా.

"వాడా—వాడు ప్రతి చోటా అంతేలేండి. తనకు పెళ్ళి కాలేదని ఒక అబద్ధం ఆడేస్తాడు పెళ్ళాన్ని పుట్టింట్లో ఉంచేసి. ఇక చూసుకోండి. పెళ్ళికాని కుర్రవాడని తెలుసుకోగానే ఆఫీసులో ఉంటారు కదా ఆడపిల్లల తండ్రులు, అన్నలు బంధుజనం, వాళ్ళు కాక పెళ్ళి కాని లేడీ క్లర్కులు. ఇంకేముంది 'దొరికాడు దొంగ' అన్నట్లుగా అందరూ వాడిని అభిమానంగా చూసేసి వాడి వర్కు అంతా తమ భుజస్కంధాల మీద వేసుకుని వాళ్ళే చూసు కుంటారు. శుభ్రంగా కాఫీలు టిఫిన్లు ఇండ్లకు ఆహ్వానాలు వచ్చేస్తాయి. వాడేమో జామ్మంటూ తిరుగుతుంటాడు. ఆఫీసరుగారికి ఆడపిల్లలు ఉంటే సెలవు పుడుతుంది వాడికి. వాడా ఆఫీసుకే అల్లుడైపోతాడు. ఎవరికి వారు తమ కూతుర్ని అని ఒకళ్ళు, తమ చెల్లెల్ని అని మరొకళ్ళు లేడీ క్లర్కులు తమ వాడిగా చేసుకోవాలని వాళ్ళూ ప్రయత్నిస్తుంటారుకదా. ఇక చూసుకోండి. వాడు వెలిగే వెలుగు. . . బాగుందా. అయితే ఇక్కడ కూడా నాటకం ఆడుతున్నాడన్న మాట. . ." అందర్నీ చూస్తూ హేళనగా అన్నాడు.

బిక్క చచ్చిపోయారు అందరూ శంభుపతి చెప్పిన నిజం విని. యల్. డి. సి. దగ్గర నుండి ఆఫీసరు వరకూ అందరూ ఎవరికి వారే తేలు కుట్టిన దొంగల్లా అయిపోయి మనసులోనే లక్ష తిట్లు తిట్టుకున్నారు రాంబాబును.

రెండు నెలల తరవాత అంటే సెలవు పూర్తయిన తరువాత ఆఫీసుకు వచ్చేడు రాంబాబు. శంభుపతిని మనసులో లక్షతిట్లు తిట్టుకున్నాడు తన గురించి నిజం చెప్పేడని తెలుసుకుని. ఆఫీసరు దగ్గర నుండి పిలుపు వస్తే ఆఫీసరు రంగారావు దగ్గరకు వెళ్ళాడు రాంబాబు. రాంబాబుకు ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ అందిస్తూ — 'పులి మీసాలు పట్టుకుని వూరేగుతావుట్రా రాస్కెల్' అనుకున్నాడు ఆఫీసర్ రంగారావ్.

ట్రాన్స్‌ఫర్ లెటర్ జేబులో ఉంచుకుని "ఏం చేద్దాం. అయిపోయింది ఇక్కడి వాళ్ళతో ఋణం. మళ్ళీ కొత్త ముఖాలు ఇదే నాటకం. అక్కడెంత మంది పెళ్ళి కావలసిన లేడీ క్లర్కులు, ఆడపిల్లల తండ్రులు, అన్నలు బంధుజనం ఎంతమంది ఉన్నారో అను కుంటూ అందరి వంకా ఒక మారు అమాయకంగా చూసి ఆఫీసు బయటకు నడిచాడు 'పని దొంగ యు. డి. సి రాంబాబు.' *